# ఆంధ్ర నాటకముల విజృంభణము

దర్భా యజ్ఞేశ్వరసోమయాజులు గారు, బి. ఏ., యల్. టి.,

ఆంధ్ర దేశము చాలకాలమునుండి ప్రఖ్యాతిఁ గన్నదయ్యును, నాంధ్రవాఙ్మయమునాత్ర మంతపురాతనమైనదానివలెఁ గాన్పించుటలేదు. మనసారస్వతమునకు సంబంధించిన విషయములన్నియుఁ గూడఁ దీవ్రశోధనలకుఁ బాల్పడవలసియున్నవి. ఇట్టిపరీక్ష నందవలసిన వానిలో నాటకవాఙ్మయ మొకటి. ప్రస్తుతము మనవారిలో నొకకొందఱు నాటకములనుగూర్చి గ్రంథములను వ్యాసములను వ్రాయుచున్నారు. కొందఱిదివఱకొకకొన్నిఁటినిగూడ వ్రాసియున్నారు. ఇంతలు పెద్దలు తలఁచి వ్రాసిన విషయములనుగూర్చి నేవ్రాయ నుంకించుట యొక మొండిసాహసమని నేనెఱుంగుదును. ఇట్టిపూనికసాంతముగా నెఱవేర్చునంతటి సామర్థ్యము నాయందున్నట్లును దోఁచుటలేదు. కపులు వారాశిబంధించుతఱిని ఉడతచేసిన స్వల్పసహాయము ట్లల్పమాత్రనాంశికలితమైన యీవ్యాసమును వ్రాయఁగడఁగితి. ఇందలి గుణలేశము లేమేనియున్నచో గ్రహింతురుగాక యని వాచకులఁ బ్రార్థించుచు విషయరచనమున కుపక్రమించెదను.

ఈవ్యాసమున నాటకముల యావశ్యకత, వాని యుత్పత్తిక్రమము, వానియభివృద్ధి, వానిలక్షణములు, వాని ప్రస్తుతస్థితి, వానిని సర్వజనాదరణీయములుగా నొనర్చుటకై చేయవలసినయత్నములు, నను వీనినిగూర్చి నానేర్చువిధంబునఁ బ్రకటించెదను.

ప్రపంచమునందలి యన్ని సారస్వతములందును బ్రకృష్ట సారస్వతభాగములలో నాటకముల నొకశాఖగా భావించుచున్నారు. ఏదేని యొకజాతియొక్క నాగరకతకును హేతుభూతములగు కారణజాలములలో దాని నాటకసారస్వత మొక్కటియనుట యతియోక్తి కాదు. మతమును బోధించుటకు మిక్కిలి యుపయుక్తమైన సాధనము నాటకసారస్వతము. జాతీయతాశయముల నాయాజాతివారల మనంబులందు దృఢముగ నెలకొల్పఁగల సాధనము నాటకసారస్వతము. మానవుల మనంబులందు వీరరసమును రగుల్కొనఁజేయు సాధనము నాటకసారస్వతము. కరుణను, భక్తిని, అనుకంపను మనంబులం దుత్పన్నముచేయుటకు నాటక సారస్వతమే ముఖ్యసాధనము. నీతిగఱపుటకును, విద్యావిహీనులకు సద్వర్తనములను గఱపుటకును విద్యాధికులకును విద్యావిహీనులకును దగు నాహ్లాదమును గల్పించుటకు వారిని దుర్మార్గప్రవర్తులు గాకుండఁజేయుటకును నాటకములే కారణభూతము లగుచున్నవి. మతవిభేదములను నిర్మూలించి యన్నిమతముల వారియెడ సమానభావమును గల్పింపఁజాలు నైపుణ్యముగలవి నాటకములు. వేయేల నాటకములు జాతియొక్కయు, తెగలయొక్కయు సంస్కారణసాధనములుగఁ బరిణమించుచున్నవి. ఇట్టి యుత్కృష్ట సారస్వతాంగము మనయాంధ్రమున నవీనముగా నంకురించినదని తెలుప నవసరము లేదు. నాటకములే మన సంస్కృత సారస్వతమున నుత్తమగ్రంథము లను ప్రశస్తికెక్కినవి. ఆంగ్లసారస్వతమునఁ జాలఁ బ్రకృష్టనాటకములను రచించిన "షేక్స్పియర్" అనునాతఁడే కవిసామ్రాజ్య పట్టభద్రుఁడై నెగడినాఁడు. అభిజ్ఞానశాకుంతలమును రచించుటంజేసియేకదా కాళిదాసున కనూనమైన ప్రఖ్యాతి గల్గినది. ఇట్టి సర్వోత్తమమైన సారస్వతాంగము మనయాంధ్రదేశమున నేయేపరిణామముల నందుచుఁ బెంపొందుచు వచ్చినదో యించుక పరిశీలింపఁ బూనెదను.

ఇప్పుడు నాటకముల నబుగుపోకకై చూచువారు చాలమంది యున్నారు. ఇట్టి కాలక్షేపమునకై పుట్టిన విషయములను కాలక్షేపములని పిలుచుచున్నారు. ఇట్టి కాలక్షేపములను నాల్గుతెగలుగా విభజింపవచ్చును. విషయప్రధానములు, సంగీతప్రధానములు, అలంకారాంగ విక్షేప ప్రధానములు, హాస్యప్రధానములు నను నాల్గుభాగములే స్వాభావిక విభాగములుగ నేర్పడుచున్నట్లు నాకుఁ దోఁచుచున్నది. పురాణములు చదువుటను వీనిలో విషయప్రధానవిషయముగాఁ జెప్పియున్నాను. అనాదినుండియు మనదేశస్థుల కాముష్మికచింత మెండు. అర్థమునందు మనవారి కంతమోహమున్నట్లెంగును నెచ్చటను గాన్పింపదు. పరదారగమనాదులయందు విముఖతయు, దయాసత్యశౌచములయందాసక్తియు, దైవచింతచే ముక్తిగనుటయు నన్నవియే మన యార్యసంతతుల యాదర్శాశయములు. కావున నీ యాదర్శములనుగూర్చి బోధించు గ్రంథరాజములను జదివించుట వానిని వినుచుండుట యన్నవి మనదేశమునం దొక యనాదిసిద్ధ సాంప్రదాయము. పురాణశ్రవణమునందు ప్రేక్షకులు తాము వినువిషయములకే యెక్కువ గణ్యతను జూపించుచుందురుకాని పురాణములను చదువు పౌరాణికునిమీఁదఁ దమదృష్టిని నిలుపరు. దీనంతే సియే నే నిద్దానిని విషయప్రధానకాలక్షేపమని వక్కాణించితిని.

సంగీతప్రధానములగు కాలక్షేపములను మూఁడిటి క్రింద విభజింపవచ్చును. హరికథలు, వీరగీతములు గొల్లసుద్దులు నన్నవి యీతెగకుఁ జెందుచున్నవి. సంగీతప్రధానములనుటచే వీనియందు విషయమున కెట్టి ప్రాధాన్యమును లేదనిమాత్రము భావింపఁజనదు. వీనిలో ననాగరిక గుణములను బ్రకటించెడిది గొల్లసుద్దులు. ఒక్కమానవుఁ డేదో యొకకథనుగూర్చి పాడుచుండును. ఆకథను వినవచ్చినవారిలో కొందఱు కీర్తన పల్లవి నొక్కుమ్మడిని పాడుచుందురు.

"హరిహరీ నారాయణో ఆదినారాయణా కరుణించి మమ్మేలు కమలలోచనుఁడా!" యని రాజమహేంద్రవరములోని పడవలవారు బృందముగఁగూడి పాడుచుండి రనఁగు యీగొల్లసుద్దులకు [illegible].

వీరగీతములన్నవి యొకమహావీరుని చరిత్రమందలి యుత్కృష్టవిశేషములనుగూర్చి కీర్తించుచుండు. ఆంధ్రదేశమునం దాబాలగోపాలము వినియున్న వీరగీతము బొబ్బిలికథ. దీని పాడువాండ్రు తంబూరాను గుమ్మెటను, తాళములను, బొటనవ్రేలున రెండు కంచందెలను, తోడుచేసికొని పాడుచుందురు. గొల్లసుద్దులఁబాడువారి కిట్టి యంత్రసహాయము లేవియును నుండవు. వీనిని జాగ్రత్తతో వినిన మనకు దేహమునఁ బులకలు పొడముచు. వీనిశ్రవణమున మనకు జనించు వీరావేశము పోషితమైనచో మన మలఁతికాలములోనే వీరభటుల మయ్యెదము. మరాఁటికథ, అంజమ్మకథ, తిరుపతమ్మకథ, మున్నగు నితరకథలీతెగకుఁ జెందినవని యెఱుకపడుచున్నది. ఈపాటలనామముల నరసిచూడ నివి, వీరరసమునో, భక్తిరసము, పాతివ్రత్యమాహాత్మ్యమునోగూర్చి యున్నటించుచుండుననియు నివి యొక్కొక్కటొక్కొక్కరసమునుమాత్రమే పురస్కరించికొని యున్నాని సకల ఎన్నిటని ప్రకటించుచుండుననియు మనము తెలిసికొనుచున్నాము.

వీనికంటె నాగరికతఁ జెందిన సర్వజనాదరణీయమైన కాలక్షేపములు హరికథాకాలక్షేపములు. ఇవి సాధారణముగా దేవాంశసంభూతులయు, నవతారపురుషులయు చరిత్రములనుగూర్చి యున్నటించుచుండును. వీనియందు విషయమునకును, సంగీతమునకును సమానప్రాధాన్యమున్నది. వీనిని బ్రకటించువారికిఁ గొంచె మభినయజ్ఞానముకూడ నావశ్యకము. వీరు గజ్జెలు గట్టుకొని దుకూలములను ధరించి భక్తికి నలరుచు బాహ్యచిహ్నములను వెలిబుచ్చునలంకారములతో నలరారుచుండుటే సాంప్రదాయము. హరికథలను జెప్పువారికిఁ దోడుగా వాయులీనము, మృదంగము, తాళము, సుతికూడ నుండుటే చూచుచున్నాము. హరికథయం దొకటికంటె నెక్కుడు రసము లుండుట సహజము. వీని కట్టి వైరుధ్యమును కలుగకుండఁ బోషించి ప్రకటించుచుందురు. ఇది యిట్లుండ, వీనియందుఁ గొంచెము సభ్యమగు హాస్యమునకుఁగూడ స్థానము గలదు.

ఇఁక మూఁడవవిభాగమగు నలంకారాంగవిక్షేపభూయిష్ఠములగు కాలక్షేపములనుగూర్చి యరయుదము.

ఈ తెగకుఁ జెందిన ప్రదర్శనములను మూఁడుభాగములుగా విభజింపవచ్చును. ఇవి తోలుబొమ్మలు, భాగవతములు, వీథినాటకములు ననువిధులఁ బరఁగుచున్నవి. వీనిలోఁ దోలుబొమ్మలన్నవి ప్రప్రథమమునుండియుఁ బ్రచారములోనున్నట్లు గ్రహించుచున్నాము. ఈ ప్రకటనములు సాధారణముగాఁ బురాణగాథలను బ్రకటించుచుండును. ఆయా ప్రకటిత విషయములందలి యాయా పాత్రముల కొక్కొకదాని కొక్కొక తోలుబొమ్మచే నెలయించి, యాయాపాత్రములు సంభాషించుసమయములం దాయా బొమ్మ నాడించుచుఁ గథనంతను బొమ్మలాటగాఁ బ్రకటించుచుందురు. వీని ప్రకటనములందుఁ బాడెడిపాటకత్తె ప్రత్యేకసాంప్రదాయముగలదియైయున్నది. తెరలో బొమ్మలనాడించుచు వారివారి సంభాషణములను బ్రకటించువారొకరిద్దఱుండి బొమ్మల నాడించుచుందురు. ఈబొమ్మలు రెండుమూఁడు గీతులకంటె నెక్కుడు విధములుగాఁ దిరుగాడఁజాలవు. ఆడించువారి హస్తనైపుణ్యమును బట్టి యవి సమయానుకూలముగా వర్తించుచున్నట్లగపడును. తోలుబొమ్మలును, నీతెగలోని మూఁడుతెఱఁగుల కాలక్షేపములను రాత్రులందుఁ బ్రకటింపనర్హములే కాని దినమందుఁ బ్రకటింప ననర్హములు. పై రెండుతెగలలోని కాలక్షేపములును పగటిపూటలందేని, రాత్రులందేని ప్రకటింపవచ్చును. తోలుబొమ్మలకు వలయుపరికరములు బొమ్మలు, దీపములు, తాళహంగు (తాళములు, సుతితిత్తి, మద్దెల) మున్నగునవి. వీనియందు హాస్యపాత్రములఁ బ్రకటించుబొమ్మ లుండును.

వీని తరువాతఁ బ్రచారములోనికి వచ్చినది భాగవతములు. ఇవి హరికథలకువలె భక్తిప్రధానము లయ్యును నెక్కువ శృంగారరసప్రధానములు. వీనియందు సాధారణముగాఁ గృష్ణునికథయే ప్రకటించుచుందురు. ఇందు సత్యభామయొక్క నగలాడితనమును, ప్రౌఢభావమును బ్రకటించుచుందురు. ఇందు స్త్రీపాత్రమునకే యెక్కువ ప్రాముఖ్యము. ఇందు పురుషపాత్రమును స్వీకరించినవాఁడే హాస్యము నేర్చినదిట్ట. ఈతఁడు సాధారణముగ భరతశాస్త్రమునందు నేర్పరియై యుండును. స్త్రీపాత్రమును ధరించినవాఁడు భరతశాస్త్ర విశారదుఁడై యుండవలెను. అంగవిక్షేపమే భాగవతమునకు జీవము; కథ స్వల్పము; శృంగారమే ప్రధానరసము; సరసమే దీనికి యాశయము; ఉత్తమపతివ్రతా లక్షణ ప్రకటనమే దీని ముఖ్యోద్దేశము; గయ్యాళుల దుర్నయగర్హణమే కొంతమట్టునకు దీని కుచితమైన హాస్యము. దీని ప్రకటనమునకు వలయు పరికరములు, పాత్రములు ధరించుదుస్తులు, నలంకారములు, తాళము, మద్దెల, సుతి, ప్రధానపాత్రమువెంటఁ దోడుగాఁ బాడువాఁడుకూడ నొకఁడుండవలెను. ఇది రాత్రులందుఁ బ్రకటింప ననువైనదే కాని పగటియందుఁ బ్రకటింప ననర్హమని వేఱె చెప్పనక్కఱలేదు. పూఁతపూసికొనిన రంగులును, వేషములువేసి ధరించుకొనిన కట్టుసొమ్ములును బగటియందు దేహ్యభాజనములుగా నగపడుటే దీనికిఁ గారణము.

కాలక్రమమునఁ బ్రేక్షకులు భాగవతావలోకనములనే వినుఁగుచెందుటచే నొకటికంటె నెక్కుడు రసములను బ్రకటించెడి భాగవతములవంటి కాలక్షేపము లాచరణలోనికి వచ్చినవి. వీనినే వీథినాటకములని యున్నారు. వీథియందుఁ బ్రకటించెడినాటకము లగుటచే దీనికీ నామమిడితిరిగాని దీనికిని వీథియనఁబడెడి సంస్కృతనాటకవిభాగమునకు నెట్టిసంబంధమును లేదు. తోలుబొమ్మలవలె నేదో యొకకథను బురస్కరించికొని యందలిపాత్రముల నాయాపురుషులు ధరించుచు, భాగవతమునందువలె నాయాయవస్థల నభినయపూర్వకముగా వ్యక్తముచేయుచుఁ గాలక్షేపము చేసెదరు. వీనియందుఁ బాత్రములు భాగవతములందలి దుస్తులవంటిదుస్తులను, నగలను ధరించుచుఁ దెఱమఱుఁగున కొక్కొకపాత్రమునే తీసికొనివచ్చి రంగమునఁ బ్రవేశపెట్టును, నా పాత్రముయొక్క పనియైన తరువాత నిష్క్రమింపఁ జేయుచుఁ గథను బ్రకటించెదరు. ఇందు సంభాషణమే విషయప్రకటనావిధానము. దుస్తులు, ఆభరణములు, మద్దెల, తాళములు, సుతి యనునవియే దీని ప్రకటనమునకు వలయు పరికరములు.

కేవల హాస్యరసప్రధానములైన కాలక్షేపములు రెండు తెఱఁగులుగా విభజింపఁ బడుచున్నవి. హాస్యగాండ్రు, పగటివేషగాండ్రు నను రెండుతెఱఁగు...

తమమాటనేర్పరితనముచేతను, వేషముచేతను, సహజవిరుద్ధప్రకటనములచేతను మనమానంబుల నలరించెదరు. హాస్యగాండ్రకు వాచాలత మెండు. వారు విపరీతవిషయములను మానవుల కారోపింతురు, లోకవిరుద్ధ విషయములను సంభవాంశములుగఁ బ్రకటింతురు, విపరీతములగు విరోధాభాసములఁ బచరింతురు, చమత్కారగ బంధురముగ మాటలాడి ప్రేక్షకలోకంబు నలరించెదరు. వీరికిఁ దోడ్పాటగు పరికరము లేవియు నుండవు గాని వీరి కంఠముమాత్రము యిచ్చవచ్చినరీతిని సమయోచితములైన నినదంబులు సేయు సామర్థ్యముగలదిగా నుండును.

పగటివేషగాండ్రు కేవలహాస్యగాండ్రకువలెఁ జతురవచో విలాసలాలసులు. వాక్చాతుర్యమునకుఁదోడు వీరి కనుకరణ నైపుణ్యముకూడ నావశ్యకము. వీరేదేని యొక గ్రామమునకువచ్చి యచ్చట కొన్నిదినంబులుండి దినమొకరీతిగ వేషమువేయుచు నింటింటికిఁబోయి యా వేషమునే చాతుర్యముతో భావగర్భితములైన సంభాషణవాక్యములతోఁ బ్రకటించి యా యింటియజమానుల నలరించెదరు. వీరి నైపుణ్య నైసర్గికమెట్టిదో కాని వీరు వీరివేషములను బాగుగ నిగ్రహించెదరు. వీరువేయు పంతులు, పఠాణీవేషములకు చాల ప్రసక్తిగలదు. పగటివేషగాండ్రకు వలయు పరికరములు వారివేషములకు వలయుదుస్తులు, తాళహంస.

నానాఁటఁ బాశ్చాత్యనాగరికత ప్రబల, పాశ్చాత్య నాట్యపరిచయము గల్గి వారినాటక ప్రకటనవిధానములు మనవాండ్రమనంబుల నలరింపసాగినదాదిగా మన వీథినాటకములు నూతనపరిణామములను గాంచినవి. నాటకశాలలు స్థాపించుట, రంగములనుఁ బ్రకటింపఁబోవు విషయానుగుణముగానుండు దృశ్యములతో నలంకరించుట, ఖరీదుగల దుస్తులను వేషగాండ్ర కొసఁగుచు నాయా పాత్రములను రంగములోనికిఁ గొనివచ్చుచు నిష్క్రమింపఁ జేయుచున్నారు. ప్రతియంకావసానమున దృశ్యప్రతిసీరముల మార్పులచేతను నాయా తెరలనువాల్చుట, చుట్టుట యను బాహ్యచిహ్నములచేతను బ్రకటించుచున్నారు.

ఇది యిట్లుండ మనవారు పారసీకనాటక సమాజముల మర్యాదలకు మట్లుపాడుట, నృత్యమునకుఁగూడ నాటకములం దొకకొంత ప్రాధాన్యమొసఁగుట, సప్తస్వరప్రస్తారమునం జనించి శాస్త్రజ్ఞుల సమ్మతిని నడచిన రాగములకే కట్టుపడక కొన్ని పారసీకరాగములను గ్రహించి యాదరణలోనికిఁ గొనివచ్చుట, మున్నగు మార్పులను గల్పించి నవీననాటకములను బ్రకటించుచున్నారు.

నాటకములు కేవల దృశ్యకావ్యములే యగుటచే వాని లక్షణములుకూడ వాని ప్రకటనవిధుల ననుసరించి యించుక మారుచుండుట సహజము. ఇట్టి మార్పులను సూచించుటకుఁ బూర్వము వాని లక్షణములంగూర్చి మనవారును, మన మనుకరించిన పాశ్చాత్యులును నేర్పఱచిన లక్షణముల నించుక యెఱుఁగు టావశ్యకము.

దృశ్యప్రబంధములను రూపకములను సాధారణ నామములతో వ్యవహరించుచున్నారు. ఇవియన్నియుఁ గూడ నెవఁడో యొక నాయకుని యవస్థనుగూర్చి చెప్పుచుండును. ఆనాయకుని యవస్థల నొకానొకఁడు సరిగా నభినయించి యనుకరించుట నాట్యమనియు, నానాట్యము వివిధరూపములవలెఁ జూడ నర్హమైన నగుట రూపమనియు; నటునియందు నాయకుల యవస్థల నారోపించుటచేఁ గలిగిన యారూపమే రూపకమనియు వ్యవహరించుచున్నారు. శృంగారాదిరసముల నాశ్రయించిన యీరూపకంబు 'నాటకము, ప్రకరణము, భాణము, ప్రహసనము, డిమము, వ్యాయోగము, సమవాకారము, వీథి, అంకము, ఈహామృగము' నని దశవిధము లగుచున్నవి. సముచితవిభావాదులవలన నతిశయించి ప్రకాశించు 'రతి, హాస, శోక, క్రోధోత్సాహ, భయ, జుగుప్సా, విస్మయ, శమంబు'లను స్థాయిభావములు వరుసగా 'శృంగార, హాస్య, కరుణ, రౌద్ర, వీర, భయానక, బీభత్సాద్భుత, శాంతంబు' లను [1]రసంబులగును. విరుద్ధావిరుద్ధభావంబు లెన్ని గలసినను వాని నణఁచి తానొకటియే వెలయుభావము స్థాయి యనఁబడును. దశవిధరూపకంబులును గూడ ననుకరణంబులే యగుడు

1. "లలితవిభావాదులచే నలఘు తరస్థాయిభావమమరున్ రసమై."

2. "జగతి భావసంచయము లెన్నిగలిసిన మించనీక, తాన కనుపట్టుభావంబు స్థాయి దలఁప"(నరసభూపాలీయము.)

వానికభేదము సంభవింపఁదగినదిగా నున్నను, వస్తువు, నాయకుఁడు, రసము నను నివి మూఁడును వానియందు విభేదములను గల్పించుచున్నవి.

ఇతివృత్తములకు 'ఆరంభము, ప్రయత్నము, ప్రాప్తిసంభవము, నియతప్రాప్తి, ఫలయోగము'నను అవస్థ లుండును. ప్రధానేతివృత్తము 'నాధికారిక'మనియు, ప్రసంగవశమున దానిలోనికిఁ గొనివచ్చిన యితివృత్తమును 'ప్రాసంగిక'మనియు వ్యవహరించుచున్నారు. ఒక ప్రయోజనములోఁ గూడిన కథాంశంబులకు వేఱొక ప్రయోజనంబుతోడి సంబంధము సంధి యనఁబడును. ఇవి 'ముఖము, ప్రతిముఖము, గర్భము, అవమర్శము, ఉపసంహృతి' అని యైదువిధంబులు. ఇట్టిసంధులన్ని యితివృత్తములందును గాన్పించుచుండును.

ఉత్తమపాత్రములు తఱచుగా లలితంబులగు తత్సమపదంబులతోఁ గూడినభాష ప్రయోగింప నుచితంబు. నీచపాత్రంబులకుఁ దద్భవదేశ్య పదంబులతోఁ గూడిన భాష యుచితంబు. వీనియం దసభ్యంబగు గ్రామ్యం బప్రయోజ్యంబు.


విఘ్నశాంతికై చేయు నాంది కావ్యార్థమును సూచించునదిగా నుండవలెను. నాందిని జదువు సూత్రధారుఁ డొకఁడును, నితివృత్తమునందలి కథాంశమును సూచించువాఁడు మఱియొకఁడునుగూడ నుండవలె నను నియమమున్నది. సూత్రధారునివచనంబులఁ జాటఁబడెడి కథకుఁ బోలిన వాక్యమునుగాని, దాని యర్థమునుగాని గైకొని పాత్రము రంగమును బ్రవేశింపవలెను. సూత్రధారుఁ డర్థమును, పాత్రమును సూచించుట, యతఁడు నిష్క్రమించుట, పిదపఁ గథ ప్రారంభించుట యనునివి క్రమముగా జరుగవలెను.

ధీరోదాత్త లక్షణలక్షితుఁడును, ప్రఖ్యాత వంశజుఁడును కీర్తికాముఁడును తేజస్వియు నగు రాజర్షియో లేక దివ్యుఁడో నాటకంబునకు నాయకుఁడుగా నుండవలెను. పురాణప్రసిద్ధమైన యితివృత్త మిందు ప్రధాన కథగా నుండవలెను. రసంబునకును నాయకధర్మంబులకును విరుద్ధంబు లగుకల్పనలను, వర్ణనలను విడువవలెను. [illegible]

గాని, రసమునకు బాధగల్గునట్లు వస్తువర్ణన మొనరించుట గాని తగదు. వీరశృంగారములలో నేదియేని యొక్క రసమునకుఁ బ్రాధాన్యమొసఁగి తక్కటివాని కుచితస్థానముల నొసఁగఁదగును. యుద్ధము, దూరప్రయాణము, దూరాహ్వానము, మరణము, రాజ్యవిప్లవము, దేశోపద్రవము, బలాత్కారము మున్నగువానిని ప్రవేశకాదులచే సూచింపవలెనుగాని యంకములచేఁ బ్రత్యక్షముగఁ బ్రదర్శింపఁ జనదు. న్యాయకవధ సర్వథాత్యాజ్యంబు. నైజగుణంబులను ముఖ్యములగు వాస్తవాంశములను నవశ్యముగాఁ బ్రకటింపవలెను ఒక్కొకయంక మొక్కొకనాఁడు ప్రవర్తింపఁదగిన యొక్కొక ప్రయోజనమును మాత్రమే వర్ణింపవలెను. అందలి కథాంశము నాయికానాయకులలో నెవరికో యొకరికి సంబంధించినదై యుండవలెను; అందు ముగ్గురో నలుగురో పాత్రములుమాత్ర ముండఁదగును. నాటకములం దైదుమొదలు పదియంకముల వఱకు నుండవచ్చును ఇట్టిసూత్రములనే దృశ్యకావ్యశాసనము నాటకంబనురూపకంబుయొక్క లక్షణములను తెలియించుచున్నది.

ఇఁక నాంగ్లవిమర్శ విశారదులు నాటకలక్షణముల నెట్లు నిర్వచించిరో చూతము. రసప్రకటనము (action) యొక్క వివరణమే నాటకముయొక్క ముఖ్యాశయము. గ్రంథస్థములగు పురుషులే వాస్తవముగా రస ప్రకటనమును వివరించుచున్నట్లనుకరించి ప్రకటింప నర్హములౌనట్లు కల్పించినగ్రంథములే నాటకములను నామమున కర్హములు. రసప్రకటనముయొక్క వివరణార్థ మితరుల ననుకరించుట యన్నది నాటకాదుల నైసర్గికము. వాక్కులచేతను, సంగవిక్షేపాది యభినయాదులమూలమునను మానవు లొకరినొక రనుకరింపఁ గలుగుచున్నారు. వీనికిఁ దోడుగా నాయామూలపురుషులు ధరించెడి దుస్తులను ధరించికూడ వారివారి ననుకరింపవచ్చును. రసప్రకటనముయొక్క వివరణమునకై యివి తోడ్పడినపుడే యాప్రదర్శనములు నాటకప్రదర్శనము లనఁబడుచున్నవి.

ఆకారములకు జీవమును బోయునట్టి భావనాశక్తి యెనిచో నట్టిసిద్ధాంతములనుగూడఁ జిరస్థాయిగనుండెడి [illegible]





శ్రీమతి యన్. కే. మీనాక్షీ సుందరమ్మగారు


ఈమె అనంతపురమునందలి శారదాసమాజమున కధ్యక్షురాలుగ నుండెను. రాజమండ్రి కళాశాలలో ప్రొఫెసరుగ నున్న శ్రీయుత యన్. కే. వెంకటేశనుగారి సతీమణి.



శ్రీమతి ఆచంట రుక్మిణమ్మగారు, బి. ఏ.,
ఈమె డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారి సతీమణి
ప్యారిసులో జరిగిన అంతర్జాతీయస్త్రీసమావేశమునకు
ప్రతినిధిగా పోయియున్నారు.



శ్రీరావు లక్ష్మీదేవమ్మగారు, బి. ఏ.,
పిఠాపురనివాసులును వెలమకులమువారును నగు
రావు సూర్యారావుగారి పుత్రి.
ఈసంవత్సరముననే పట్టపరీక్షయందుజయముగాంచినది.



మిసు అన్నాజోషువాగారు, బి. ఏ., (ఆనర్సు)
జంతుశాస్త్రమున ఆనర్సుపరీక్షయందు రాజధానిలో
ప్రథమస్థానమున విజయముగాంచినది.
19 ఏండ్ల మలబారుదేశపు సిరియను క్రైస్తవ స్త్రీ.

భూతములు కాఁజాలవు. నాటకముయొక్క రచనమున కుపక్రమించినతోడనే భావనాశక్తియొక్క పనికూడ ప్రారంభమగుచుండును. నాటకముయొక్క భావనయం దే, దాని రసప్రకటనముయొక్క బీజాంకురములుకూడ నుండును. నాటకముయొక్క మృతకళేబరమనఁదగు 'విషయము' (Subject)నందు మాత్ర మీ బీజాంకురములు లేవు. కాళిదాసుని శాకుంతలములోని విషయము పురాణములలోని శకుంతలకథయే? నాటకమునందలి రసప్రకటనము పురాణస్థవిషయము మాత్రము కాఁజాలదు. పురాణాంతర్గతమైన కథను, నాటకముయొక్క యితివృత్తముగా మార్చుట-అనఁగా దానికి రసప్రకటన పరిణామమును గల్పించుట—యన్నదే నాటకకర్తయొక్క ప్రథమకర్తవ్యము. గ్రంథరచనముతోఁ బాటు విషయవిభావములు కూడ నుపబృంహణమందుచున్నను, రచనము మాత్రము భావముల ననుసరించియే సాగుచుండును. విషయమును సంపూర్ణమగు రసప్రకటనముగా నొనరించుటే యావశ్యకర్తవ్యము. అసంపూర్ణమగు విషయ పరిణామమునం జేసియే యసంతృప్తికరములగు నాటకము లుత్పన్నము లగుచుండును.

రసప్రకటనమున కేకత్వ మావశ్యకము. అనుదిన జీవితాదులందలి తటస్థాంశములను, చారిత్రక విషయములను, కల్పితకథాంగములను, మఱికొన్ని యితరవిశేషములను గ్రోడీకరించి యొక్క రసప్రకటనముగా నొనరించుటే నాటకభావనయొక్క నైసర్గికగుణము. గ్రంథకర్త లుపపాదింపవలసిన విషయ మిదియే. నాటకములోని విషయజాలమంతయుఁ గార్యకారణపరంపరా బంధురంబగు నొక్క సరమువలె నుండవలెనని యీ రసప్రకటనైక్యతాతత్త్వముయొక్క యాశయము. ప్రధాన రసప్రకటనముయొక్క గమనమునకుఁ దోడ్పాటొనర్చునట్టి యొకటి రెండు రసప్రకటనముల నందుఁ జొనిపింపఁగూడదని మాత్ర మీయేకత్వ తత్త్వము విధించుట లేదు. గ్రంథమునం దొక్క ప్రధానపురుషుఁడుమాత్రమే యుండవలెననికూడ నిది విధించుట లేదు.

రసప్రకటనైక్యతకుఁ దోడు "స్థానికైక్యతా కాలైక్యతలను" గూడ నాటకములందుఁ బాటింపవలెనను నియమము గలదు. ఒక్క రసప్రకటనము నవిచ్ఛిన్నమైనదానినిగ నగపఱున ట్లొనర్చి దాని యేకత్వగుణమును సులభముగా వ్యక్తముచేయుటే యీ యేకత్వసూత్రత్రయముయొక్క యాశయము. కాని మానవుల భావనాశక్తి, యొక్కటిగాఁ బ్రకటింపఁబడుచున్న రసప్రకటనమునందలి యలఁతి నిరోధములను సరకుగొనకఁ దానిని దెంపులేని నైసర్గికాంశముగ గ్రహింపఁగల్గుచున్నది. కాని స్థానికైక్యత, కాలైక్యతలకు సంబంధించిన సూత్రము లొకకొన్ని ప్రతిబంధకములకు లోనైన యితివృత్తములను విరళముగను, సంకీర్ణముగను నుండురీతిని బ్రకటించుటకుఁ దోడ్పడుచున్నవి. గ్రీకుల నాటకరంగములందుఁగల్గు ప్రతిబంధకములవలన వారు స్థానికైక్యత నొకసూత్రముగఁ బాటించిరి. రసప్రకటనము యొక్క ముఖ్యోద్దేశమును దృష్టియం దుంచుకొనినంతకాల మీ యేకత్వత్రయత్వము నుపపత్తీకరింపవలసిన యవసరమే లేదు. నాటకమంతయు నొకదినముననో లేక యొకమాసముననో జరిగినట్లు ప్రకటింపవలెనను కాలైక్యతాసూత్రమును, నాటకస్థవిషయములన్నియు నొక్క తావున జరిగినవిగనే యుండవలెనను స్థానికైక్యతాసూత్రమును రసప్రకటనైక్యతాసూత్రమంత ప్రకృష్ట పరిగణనాంశములుగా మాత్రము గోచరించుట లేదు.

రసప్రకటనైక్యతా పాటవకలితములగు నాటకములందలి రసప్రకటనమునకు సంపూర్ణత్వముకూడ నావశ్యకము. ఈసిద్ధాంతము నాటకరసప్రకటనమును నాటకవిషయమునుండి వేఱుచేయుచున్నది. రసప్రకటనములకు యథార్థమును, కళాత్మకమును నగు సంపూర్ణత యుండును. విషయములకు భావనాభూయిష్ఠమగుసంపూర్ణత యుండును. రసప్రకటనమును భావించిన గ్రంథకర్తకు దానియందలి ప్రతివిషయము యొక్క కార్యకారణసంబంధములు తేటతెల్లముగాఁ గాన్పించుచుండును గావున నాతఁ డద్దానిని తనగ్రంథమున నొక్కటిగాఁ బ్రకటింపఁగల్గును. సంపూర్ణమగు రసప్రకటనముయొక్క వివిధప్రధానావస్థల సావయవోపబృంహణమును నాటకము లన్నియుఁ బ్రకటించుచుండవలెను. ఈ సంపూర్ణతాతత్త్వమే నాటకకల్పన సూత్రములకు మూలాధారము.

సంపూర్ణతగలదని భావింపఁబడు ప్రతిరసప్రకటనమునకును. "దాని కారణజాలము, నభివృద్ధి, యౌన్నత్యము, నంత్యము" నను నవస్థ లుండును.

నాటకముయొక్క ప్రస్తావన, లేక వివరణము రసప్రకటనముయొక్క ముఖ్యాంగము. ప్రస్తావన కేవలము రసప్రకటనమునకు సంబంధించినదియే యై యుండును. నాటకమునందలి వ్యాపారములయొక్క బీజాంకురములు దీనియందే పొడగట్టుచుండును.

రస ప్రకటనముయొక్క యుత్పత్తితోఁ బ్రస్తావన ముగించును. ప్రస్తావన, రసప్రకటనములు రెండును గూడ వాని సంధిస్థానమునందుఁ బ్రస్ఫుటముగాఁ గాన్పించుచుండును. ఇట్టిసంధి యితరావస్థలందుపరసప్రకటనములను జొనిపించునపుడును, నుపాఖ్యానములను గథతోఁ గ్రోడీకరించునపుడును గోచరించుచుండును.

ఇక్కడనుండి రసప్రకటనముయొక్క యభివృద్ధి యనెడి రెండవయవస్థ ప్రారంభమగును. ఇది క్రమముగా నౌన్నత్యమనెడి మూఁడవదశఁ జెందువఱకుఁ బెంపొందుచుండును. ఈమూఁడవస్థితినందుటకుఁ బూర్వదశలు నాటకముయొక్క పూర్వార్ధమగుచున్నవి. రసప్రకటనముయొక్క యభివృద్ధినిఁ బ్రకటించు చొప్పు లనంతములు కాని యీయభివృద్ధి మిక్కిలి త్వరితగతిగలదియో లేక మిక్కిలి మందగతిగలదియో మాత్రము కాఁగూడదు.

ఔన్నత్యావస్థయందే గ్రంథకర్తయొక్క నాటకకళాకౌశలము ప్రకటితమగుచుండును. నాటకము నాడునపు డద్దాని యౌన్నత్యము ప్రస్ఫుటముగా నగుపడుచుండవలెను. సృష్టియందలి సకల నిర్మాణములకును వానివానిమధ్యసీమలందే బలము నిబిడముగా నుండును. ఇట్టిబలమున కాస్పదమైన యీయుత్కృష్ట విషయమును బ్రస్ఫుటముగా నొనర్చుటే గ్రంథకర్తయొక్క ముఖ్యోద్యమము. కల్పనాభిజ్ఞతయొక్క వైదుష్యము మీఁదను, నితివృత్తముయొక్క నాటకీకరణ సంపూర్ణత మీఁదను నీనాటకావస్థయొక్క ప్రాకృష్ట్య మాధారపడి యుండును.

ఔన్నత్యావస్థనుండి రసప్రకటనము పతనమునందుచు నంత్యము కడకు సాగుచుండును. కాంక్షిత గుణమును గల్పించుటే యౌన్నత్యముయొక్క లక్షణమైనను, నీగుణమున కెట్టిహానిని గల్పింపకుండుటే పతనముయొక్క లక్షణము. అంత్యావస్థయందు రసప్రకటనమునకు శీఘ్రగతిని గల్పించుటచే నీగుణము చేకూరును. చిత్తాకర్షణ మౌన్నత్యముయొక్క గుణమైనను, పతన మిద్దానికి భ్రష్టతఁ గల్పింపకుండుటకై యత్నింపవలెను. ఎందునుంగూడ నంత్యము లేక విప్లవ మన్నది రసప్రకటనముయొక్క సహజఫలితముగాఁ బొడగట్టుచుండవలెను. ఇంతియకాక యీ విప్లవములు రసప్రకటనముయొక్క దశల విరాగములుగ ద్యోతిత మగుచుండవలెను.

నాటకముల రసప్రకటనముల కేకత్వ,సంపూర్ణత లుండుటయేకాక సంభవత్వముండుటకూడ నావశ్యకము. పాత్రములతో రసప్రకటనమునకుఁగల సంగతత్వముచేతను, దానియందలి పాత్రములకుఁ బరస్పరముఁగల యానురూప్యమువలనను, నాటకసంభావ్యత చేకూరుచుండును. ఒకవిధముగా రసప్రకటనముయొక్క యభివృద్ధిచే నానహించఁబడి, యొక ప్రత్యేకవిధిని దాని యభివృద్ధికై తోడ్పడెడి పాత్రములనే గ్రంథకర్త వెలయింపవలెను. పాత్రములకును, రసప్రకటనముయొక్క యభివృద్ధికిని యిట్టి పరస్పరానుబంధ ముండిననేకాని యవి సంభావ్యతాగుణకలితములు కాఁజాలవు.

పాత్రములను గల్పించుటయందును, వాని ప్రకటనమునందును, గ్రంథకర్త యెక్కువశక్తిని వినియోగింపవలెను. రసప్రకటనమునం దెట్టి స్వల్పప్రాశస్త్యము గల పాత్రమైనను దిదృక్షువుల కానంద మొడగూర్చుటకై కొన్ని ప్రత్యేకగుణములు గలదిగా నుండవలెను; రసప్రకటనమునందు దాని వర్తనముకూడ వీని కనుగుణముగా నుండవలెను. ఇట్టి ఫలితము చేకూరవలెననిన గ్రంథకర్త కేమితోఁచుచున్నను సరే యాతఁ డాపాత్రముయొక్క యుదంతము నాద్యంతము తొలుదొల్త సంపూర్ణముగా భావింపవలెను. ఎవఁడో యొక ప్రత్యేక మానవుని ప్రకటించుట గ్రంథకర్త యాశయము కాదు; గాని యెవరో యొకమానవుని, కొన్ని ప్రత్యేకపరిస్థితులం దాతని వర్తనాదులను బాగుగా గుర్తించి మనంబున నిడికొని యాశివ నొకపాత్రమును గల్పింపవలెను. నాటకస్థపురుషులందఱికిఁ బ్రత్యేకత యావశ్యకముగా నుండవలెను

గాని యాయాపాత్రములకు మాత్రము వివిధాంతరములఁ బ్రత్యేకత లుండవలెను. ప్రతిపాత్రము తన ప్రత్యేకతను బ్రస్ఫుటముగాఁ బ్రకటించుచున్నను దాని ప్రత్యేకగుణములును, దానివర్తనములును, సంగతములుగానుండవలెను. సంగతిత్వమనుటచే వానికి సారూప్యమునుమాత్రమువిధించుటలేదు. పాత్రములు యథాసంభవత్వగుణ మిళితములుగ నుండవలెను. దీనినే పాత్రౌచిత్యమని వ్యవహరించుచున్నారు.

నాటకరసప్రకటనమునఁ బాల్గొను పాత్రములు హృదయాకర్షకములుగా నుండవలెను. రసప్రకటనముయొక్క గమనముమీఁద నాపాత్రమునకుఁగల ప్రభూతికిని, పాత్రముయొక్క ప్రత్యేకగుణములును దాప్యశములుగా నుండవలెను. అల్పపాత్రమువైనను సరే నాటకముమధ్య మఱియొకపాత్రమున కొద్దిమ రాఁజనము కాని వానిరాక యవసరమేయైనచో వాని గుణశీలములును, వాని రాకయుఁ బ్రస్ఫుటముగానూననలప్రాధాన్యకముగాఁ బ్రకటించి వానిరాకయొక్క యావశ్యకతను గల్పించిన తరువాతనే యాపాత్రమును రసప్రకటనములోనికిఁ గొనిపింపవలెను. ప్రధానపాత్రము ప్రాముఖ్యస్థానములనంది రసప్రకటనముయొక్క గతులను నిర్ధారణ మొనరించుచుండవలెను.

ఇప్పుడు వెల్వడుచున్న నాటకములం దుభయభాషాభిజ్ఞులును బ్రకటించిన సూత్రముల లక్ష్యములు గాన్పించుచున్నవి. కేవలము పాశ్చాత్యసాంప్రదాయముగు మట్టుకూడ మననాటకగ్రంథములందుఁ గన్పట్టుచున్నవి.

కొలఁది సంవత్సరములనుఁ బూర్వము సంగీతమును నేర్చుకొనిన వారిని మన యాంధ్రులోకము కొంచెము గౌరవముతోఁ జూచుచువచ్చినది. కాని యనుక్రమ సంగీత విద్వాంసులు చాలమంది బయలుదేరి దానియందు విశేషజ్ఞానమును సంపాదించి, కాయక్లేశములకోర్చి పరదేశవాసముచేసి శాస్త్రసమ్మతమైన గాంధర్వమునకు గౌరవమును సంపాదించిరి. దీనికీగౌరవముగల్గుటకు కారణమేమియో యోజించిచూడఁ గాయకులేయని తేటపడఁగలదు.

ఇదేరీతిని నాటకములపైన మన యాంధ్రులకు గౌరవము లేకపోవుటకు కారణము నాటకములాడువారే. దీనికి గౌరవమును సంపాదింపఁగల సామర్థ్యముగూడ నీనటశేఖరులందే యున్నది. నటులమని చెప్పుకొనువారందఱును నాత్మగౌరవమును కాపాడుకొనుచును, సంగీత సాహిత్యములందు శ్రమపడి పాండిత్యమును సంపాదింపవలెను. నాట్యమునకుఁ బ్రాణప్రదాయిని యనఁదగు భరతశాస్త్రము నభ్యసించి, దాని మర్యాదలను గ్రహించి యాచరణలోనికిఁ గొనిరావలెను.

ఇది యిట్లుండ నాటకములు దివ్యశిశువుల నర్తనాదులను బానుచేయుటకై యుపకరించు సాధనమని చెప్పియున్నాను. నాటకము నాడువారు స్త్రీలముల కసీమలను, నర్తనములను గూర్పు సంబంధమున్నట్లు. ఇట్టివారు వాత్సల్యముచేత మాత్రము నాటకములను నన్నువారిని ననుపక, లేనితము యనుచున శీవితాదుల [illegible] దివ్య [illegible] లను నా [illegible] ప్రాయములుగా నుండవలెను. నాటకముల గ్రహణార్థ మేమియో కాని యందు కొందఱు పెద్దలే నన్నిశతాబ్దములందునుగూడ గర్హింపఁబడుచునే యున్నవి. ఆంగ్లదేశమున నాటకములను "ప్యూరిటనులు" ట్లు గర్హించుచుండెడివారో వానినిగూర్చి చదివిన వారందఱికిని దెలియును. ప్రస్తుతము నుంచి సాంప్రదాయముగల కుటుంబములలోని వాఁడెవ్వఁడేని నాటకమున వేషము వేసినచో సంఘమున వానినెట్లు గర్హింతురో యది యనుభవించినవారికే తెలియును. సాధారణముగా నెవ్వఁడేని యొకనటుని జూచినప్పుడు శ్రోతృవాఁడు వీరెవ్వరని ప్రశ్నించిన "నాటకము మనిషి" యందురు గదా! ఇట్టి దుష్టనామమును బోగొట్టుటకు రెండుమార్గములే యున్నవి. నటులు తమ పావిత్ర్యమును, గౌరవమును, నిలుపుకొనుచుఁ సువర్ణవర్తులు గానుండుటయు, మంచి విద్వాంసులును, పేరెన్నికకెక్కిన సదాచారపరాయణులును, నాటకములందు భూమికలను ధరించుటయు నన్నచే. నాటకరంగములనుండి నిరక్షరకుక్షులను బారద్రోలినపుడే యది పరిహాసాస్పదము కాకుండును. "ఫస్టుపాగం ఆనరుస్పార్స్" అని యిమిడేవర్ ఆచార్యులుగారు ప్రదర్శించు నాటకాభినయము వారు కల్పించినది మాత్రముకాదు. అట్టివారు నాటకరంగముల నలంకరించుచున్నారు! వారు పేరెన్నికకెక్కిన వాకిశారి

నేని పరిహరించుచున్నారా! లేదు. నటశేఖరుల సంఖ్య వృద్ధియై వారిలో చాలమంది కళాభిమానముతో నీ లలిత కళను పోషింప నారంభించినపుడే నాటకముల కుచిత గౌరవము సిద్ధింపఁగలదు.

ఇప్పుడు మనము నాటకము లెట్లు వృద్ధినంది ప్రస్తుతస్థితికి వచ్చినవో చూచియున్నాము. విషయప్రధాన కాలక్షేపములనుండి నాటకములు తమ యితివృత్తములు పురాణపురుషుల చరిత్రములో, మహావీరుల జీవితములో యైయుండి సలక్షణమైన భాషయందుఁ బ్రకటిత మగుచుండవలెనని నిర్ణయించుకొనినవి. సంగీత ప్రధానకాలక్షేపములనుండి సంగీతము దివ్యక్షువుల నానందింపఁజేయుచుఁ దాదాత్మ్యమునందున ట్లొనర్చునని గ్రహించి యీసంగీతము, నాటకములపట్లకూడ నొకసుగుణముగానే పరిణమించునని దానిని గ్రహించినవి. సంగీతము నాటకములం దనవసరమనువారివాద మిప్పటి నటులలో నొకకొందఱు చేయు తప్పుల నాధారముగాఁ జేసికొని జనించినట్లే నాకుఁదోఁచినది. కాని యీవాదమునందు వాస్తవలేశ మొందుగానంబడియెడి. అలంకారాంగవిక్షేప ప్రధానకాలక్షేపములనుండి పాత్రములయు, రంగములయు నలంకరణములను నవస్థానుకరణమును నాటకములు గ్రహించి ప్రకటించుచున్నవి. తీవ్ర విషయ గ్రహణమునందు మానవులబుద్ధి చాలఁగాల మప్రమత్తము కాఁజాలదనియు, నాతీవ్రవిషయగ్రహణమునం గల్గుధీజడిమను బాపుటకు హాస్యమే యణువగు నాటకాంగమనియు గ్రహించి నాటకము లద్దాని నాకర్షించి స్వీకరించినవి. చూపఱ మనంబులం దొకవిధమైన చాతుచక్యమును, నావేశమును కల్పింపఁజాలుననియెంచి నాటకములు పారసీక ప్రకటనములనుండి నృత్యమునుకూడ గ్రహించినవి. ఇట్లు నానాఁటఁబ్రవృద్ధిఁ జెందుచువచ్చినయీప్రకృష్టసారస్వతాంగము నా నటరాజశేఖరుఁడను తాండవకృష్ణుఁ డుత్కృష్టస్థితికిఁ దెచ్చునుగాత యని ప్రార్థించుచు విరమించుచున్నాఁడ.

(సంపూర్ణము)

# పూర్వవాసనలు

వర్డ్సువర్తు కవి

సెట్టి లక్ష్మీనరసింహముగారు

పుట్టుటన నిద్ర గని, మఱపు గొనుటయె!
మనము జనియించినప్పుడు మనలఁ [గూడి
వచ్చు నాత్మ, నక్షత్రంబు వలె, మఱియొక
లోకమున నస్తమించి, యీ లోకమందు
నుదయమును బొందు; నుదయంబు నొందినపుడు
పూర్వవాసనల్ పూర్తిగాఁ బోవు; శుద్ధ
శూన్యముగ జన్మమొంద మిచ్చోట మనము:
మనసదనమైన యట్టి దేవుని వెలువడి,
యరుగుదెంతుము తేజోమయంబులైన
మేఘములకలంబుల విభాగ మేదినికిఁ ...

శైశవంబున మన చుట్టు స్వర్గముండు!
శైశవము పోయి బాల్యంబు సంధిలఁగ, జెఱ
సాల నీడలు క్రమ్మఁగా సాగు మీఁద;
అయిన, బాలురు స్వర్గంబు నరయఁగలరు;
తేజమటనుండి వచ్చుట తెలియుచుందు;
తెలిసికొనుచు నానందమొందెదరు వారు.

జవ్వనమున స్వర్గము దవుదవ్వులకును
బోయి, సంపూర్ణయావనంబు సమకూరె
నేని, దత్తేజమెల్ల నదృశ్యమగును;
బూర్తిగ నప్పుడు ...